క్లుప్తంగా

వైద్య శిబిరం విజయవంతం



మక్తల్: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బీమా అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. విజన్ డిస్ట్రిక్ చైర్‌పర్సన్ కడుమూరు శ్రీనివాసులు సహకారంతో 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. చికిత్సలు అవసరమైన వారికి ఆస్పత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి అంజన్‌ప్రసాద్, పృధ్వీరాజ్, ప్రమోద్, వెంకటేష్, మఠంవారధి, అనుగొండ శ్రీనివాసులు, రమేష్, అంబదాస్, కట్టవెంకటేష్, శ్రీనివాసులు, నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన వరి పంటను పరిశీలించాలి

మరికల్: మండలంలో భూగర్భ జలాలు తగ్గిన నేపథ్యంలో ఎండిన వరి పంటలను ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారుల చేత పరిశీలన చేయించాలని మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. యాసంగిలో వ్యవసాయ బోర్లపై ఆధారపడి వరి సాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం భూగర్భ జలం తగ్గడంతో చేతికొచ్చిన పంట ఎండుతున్నాయన్నారు. రైతులకు ఎకరాకు రూ.30 వేల వరకు నష్టం వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం యాసంగిలో ఎండిన వరి పంటల వివరాలు సేకరించి బాధిత రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు బావాజీ జాతరపై సమీక్ష

కొత్తపల్లి: మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో వెలసిన గురులోకామసంద్ ప్రభు (బావాజీ) జాతర ఏప్రిల్ 11 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జాతర ఏర్పాట్లపై కడా అధికారి వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో ఈనెల 4న ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కొమ్మాల్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్ష ప్యాడ్ల అందజేత

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామస్తుడు కతలయ్య పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్నట్లు దాత తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఊట్కూరు: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నారాయణపేట లయన్స్ క్లబ్ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కీర్తిశేషులు అమీన్‌పూర్ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, బాల్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జొన్నలు క్వింటాల్ రూ.4,051

నారాయణపేట: స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం జొన్నలు క్వింటాల్‌కు గరిష్టంగా రూ.4,051, కనిష్టంగా రూ.3,525 ధర పలికింది. అలాగే, శనగలు గరిష్టం, కనిష్టంగా రూ.5,609, పెసర గరిష్టంగా రూ. 6,652, కనిష్టంగా రూ.6,439, వేరుశనగ గరిష్టంగా రూ.6,080, కనిష్టంగా రూ.3,900, అలసందలు గరిష్టంగా రూ.6,659, కనిష్టంగా రూ.6,349, ఎర్ర కందులు గరిష్టంగా రూ.7,619, కనిష్టంగా రూ.6,609, తెల్ల కందులు గరిష్టంగా రూ.7,659, కనిష్టంగా రూ.6,500 ధరలు పలికాయి.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

మరికల్: మండల కేంద్రంలో సోమవారం ఏఈ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్యమోహన్‌రెడ్డి నూతన డ్రెయినేజీ పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే నిధుల కింద పైపులైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సూర్యమోహన్‌రెడ్డి, హరీష్, రాములు, రఘుపత్తిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజ్, రఘు, గోవర్ధన్, ఆంజనేయులు, శ్రీను, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్యాస్ సిలిండర్ వితరణ

మాగనూర్: మండలంలోని బైరంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు స్థానిక హెచ్ఎం వినోద్‌కుమార్ సొంత ఖర్చులతో గ్యాస్ సిలిండర్ అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు హెచ్ఎంను కోరగా దాదాపు రూ.10 వేలతో గ్యాస్ సిలిండర్ అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు అనంతమ్మ, రాజశేఖర్, పాఠశాల చైర్మన్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు

- మరుగుదొడ్లకు తలుపులు లేని వైనం
- దోమల బెడదతో విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



ఊట్కూర్‌లో ఎస్సీ బాలుర వసతిగృహం

ఊట్కూర్: పేద విద్యార్థులకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేసిన అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయం నెరవేడం లేదు. వసతి గృహాల్లో కనీసం మరమ్మతులకు కూడా నోచుకోకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యం అవస్థలు..

మండల కేంద్రంలోని కోటవీధి ప్రాంతంలో 2009 సంవత్సరంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. వసతి గృహంలో దాదాపు 150 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల కోసం 8 స్నానపు గదులు, 8 మరుగుదొడ్లను నిర్మించారు. కానీ మరుగుదొడ్లు, స్నానపు గదులకు తలుపులు విరిగిపోవడంతో తీసివేశారు. దీంతో తలుపులు లేకుండానే విద్యార్థులు వినియోగించాల్సిన దుస్థితి ఏర్పడింది. స్నానపు గదుల్లో నీటి సరఫరాల లేకపోవడంతో విద్యార్థులు ట్యాంకు నుంచి బకెట్లలో నీటిని తీసుకపోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. భవనంలోని కొన్ని గదుల్లో కిటికీలకు తలపులు కూడా విరిగిపోయాయి. దోమలు రాకుండా ఏర్పాటు చేసిన ఇనుప జాలి తుప్పు పట్టి రంధ్రాలు పడ్డాయి. వసతిగృహంలో నిరంతర విద్యుత్ సరఫరాకు 10 సంవత్సాల క్రితం సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. గత 4ఏళ్లుగా పనిచేయకపోవడంతో వృథాగా ఉంది. మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వసతి గృహంలో మౌలిక వసతులను కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



మరమ్మతుకు నోచుకోని మరుగుదొడ్లు



కిటికీలకు ఊడిపోయిన తలుపులు

తలుపులు బిగించాలి..



స్నానపు గదులకు, మరుగుదొడ్లకు తలుపులు లేక చాలకాలం అవుతుంది. కొంత మంది విద్యార్థులు బహిర్భూమికి బయటికి వెళ్తున్నారు. అధికారులు స్పందించి గదులకు తలుపులు బిగించాలి.

– టీ. ఆంజనేయులు, పదో తరగతి

మరమ్మతులు చేపట్టాలి..



వసతిగృహంలో మరుగుదొడ్లకు, కిటికీలకు తలుపులు విరిగిపోయాయి. దోమల నివారణకు ఏర్పాటు చేసిన ఇనుప జాలికి రంధ్రాలు ఏర్పాడ్డాయి. వసతిగృహంలో దోమల బెడద నుంచి కాపాడాలి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

– జే.రమేశ్, పదో తరగతి

ఉన్నతాధికారులకు తెలియజేశాం..

వసతిగృహంలోని సమస్యలపై ఉన్నతాధికారులకు తెలియజేశాం. స్నానపు గదులకు, మరుగుదొడ్లకు తలుపులు విరిగిపోయాయి. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయిన వెంటనే మరమ్మతు చేపడుతాం.

– జగదీశ్వర్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్

ఉపాధి హామీ పనుల పరిశీలన



మాగనూర్‌లో పనులు చేస్తున్న కూలీలు

మాగనూర్: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో సోమవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రహిమతుల్లా, ఏపీఓ హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలకు సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

ఊట్కూరు: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని బీకేఆర్ పౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం ప్రథమ బహుమతి మక్తల్ జట్టుకు రూ.25 వేలు, ద్వితీయ బహుమతి ఊట్కూరు చాలెంజర్ జట్టుకు 15 వేల నగదు, మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, లింగం, మోహన్‌రెడ్డి, కోరం మహేష్, నాగిరెడ్డి, అబ్దుల్‌కాదర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న బాలకృష్ణారెడ్డి

హిందూ ధర్మ పరిరక్షకుడు శివాజీ

ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న శివాజీ యూత్ కమిటీ సభ్యులు

దామరగిద్ద: హిందూ ధర్మ పరిరక్షణకు కృషిచేసిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ అన్నారు. మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మొఘల్ సామ్రాజ్య నిరంకుశ పాలనను ఎదిరించి దేశంలో హిందూ సామ్రాజ్య స్థాపనకు కృషిచేసిన గొప్ప పరిపాలన దక్షుడని కొనియాడారు. శివాజీ విగ్రహావిష్కరణకు కృషి చేసిన శివాజీ యూత్ ఆలోచన ఆదర్శం అన్నారు. నేటి యువతరం శివాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మాజీ సర్పంచ్ గురునాథ్‌గౌడ్, డాక్టర్ ప్రసాద్‌షెట్టి, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు గుడిసె నర్సింహ, శ్రావణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం



నర్వలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్వ/మక్తల్: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై బీజేపీ నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్యసాగర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జలంధర్‌రెడ్డి నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తల పేరుతో వరుసగా అసత్య కథనాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న కుట్రదారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు మంత్రి పదవి వస్తుందని ఓర్చుకోలేక అక్కసుతో ఇలాంటి చిల్లర పనులను చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోబోమని, తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, వివేకవర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, కుర్వ మహేష్, బోలుబండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

■ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తి లేదని మక్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్ అన్నారు. మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో లేని పోని పోస్టులు పెడితే వారిని పట్టుకోవడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఆరోపణల చేస్తున్నారని అన్నారు. ఎంతమంది ఆరోపణలు చేసిన ఎమ్మెల్యేకు ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీటీసీ కోళ్ల వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



మార్కింగ్ వేస్తున్న అధికారులు

కొత్తపల్లి: మండలంలోని గోకుల్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు సోమవారం మార్కింగ్ వేశారు. స్థలం ఉండి ఇల్లు లేని వారిని 16 మందిని గుర్తించి, ముగ్గురి స్థలాల్లో మార్కింగ్ వేసినట్లు ఎంపీడీఓ కృష్ణారావ్ తెలిపారు. మిగిలిన ఇళ్లకు కూడా మార్కింగ్ వేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రామన్న, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న శివాజీసేన

మరికల్: మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో చాకలి మానసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు సోమవారం ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. పేదరికంలో అల్లాడుతున్న బాధిత కుటుంబానికి రూ.18 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడే రవి, నాగరాజ్, రవికుమార్, వెంకటేష్, మునిస్వామి, రఘు, రవి, అంజి, బాలరాజ్, శివ, గణేష్ పాల్గొన్నారు.

కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి



కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని సీపీఐ (ఎంఎల్) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రజల ఇబ్బందులను తొలగించే క్రమంలో చిన్న జిల్లాలు, మండలాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైన తొలినాళ్లలోనే కోటకొండ మండల ఏర్పాటుకు వినతులు అందించి ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముందుకు సాగని ప్రక్రియ, ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి కోటకొండను మండల కేంద్రంగా ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో దాము, సలీం, మౌలాలి పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాంచందర్, ఏఓ జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు

నారాయణపేట: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌కు ఐదు ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బాధితుల నుంచి ఫిర్యాదులను ఎస్పీ నేరుగా స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించాలని ఫోన్‌లో సీఐలు, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు.

నేడు చెన్నబసవేశ్వరస్వామి రథోత్సవం



కృష్ణానది ఒడ్డున వెలసిన చెన్నబసవేశ్వరస్వామి



స్వామివారి ఆలయం

ఘనంగా బ్రహ్మోత్సవ వేడుకలు

మక్తల్: మండలంలోని ముస్లాయిపల్లి గ్రామ సమీపంలో కృష్ణానది ఒడ్డున కొలువైన చెన్నబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉత్సవాలకు నదిపై పుట్టిలో ప్రయాణించి భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. 4న మంగళవారం సాయంత్రం 5 గంటలకు రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి సేవలు ఐదు రోజుల పాటు నుంచి జరుగుతాయని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలతోపాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. బసవేశ్వరుడని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

హామీలు నెరవేర్చని కేంద్ర ప్రభుత్వం



మాట్లాడుతున్న వెంకట్‌రామ్‌రెడ్డి

మక్తల్: కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డుల్లో సీఐటీయూ, వ్యవసాయ, కార్మిక సంఘం, రైతుల సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో సబ్సిడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరైన నిధులు కేటాయించకపోవడం దారుణమని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి రూ. 3 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ గోవిందురాజ్, జ్యోతి, గోవిందమ్మ, నర్సింహ, యశోద, నమ్యాం, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్

నారాయణపేట: ఎల్ఆర్ఎస్‌పై ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో టీపీఓ కిరణ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020లో ఎల్ఆర్ఎస్‌కు రూ. వెయ్యి, రూ.10 వేలతో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ చెల్లించాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రియల్ వ్యాపారులు, ఏజెంట్లుకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కుళాయి బిల్లులు, ఇంటి పన్నులు, మున్సిపల్ కాంప్లెక్స్‌లోని అద్దెలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించాలని సూచించారు.

ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి

కోస్గి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ రుసుం 25 శాతం తగ్గింపును సద్వినియోగం చేసుకొని తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు మార్చి 31లోగా పూర్తి ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్ 99596 88603 సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



జాజాపూర్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

నారాయణపేట రూరల్/ధన్వాడ/కృష్ణా/ఊట్కూరు/కోస్గి రూరల్: నారాయణపేట మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి విద్యాబోధన చేశారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ మణెమ్మ, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా సెక్రెటరీ నరసింహ, ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీదేవి, నిర్మల, శశిరేఖ పాల్గొన్నారు.

■ దన్వాడ మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ కృష్ణా మండల పరిధిలోని ముడుమాల్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం నిజాముద్దీన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు కుర్మయ్య, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, గాయిత్రీ, మీనాకుమారీ, రమేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.

■ ఊట్కూరు బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు ప్రేమకుమారి, పారిజాత, లక్ష్మీ, నారాయణ పాల్గొన్నారు.

■ గుండుమాల్ మండల పరిధిలోని బోగారం పాథమిక పాఠశాల, కోస్గి మండల పరిధిలోని మీర్జాపూర్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, రాఘువేందర్, నార్యానాయక్, ఉపాధ్యాయులు సిద్ధిరాములు, మల్లేషం, భీమయ్య, భానుప్రకాశ్, శిరీష, మధులత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

సెంట్రల్ లైట్లకు మరమ్మతు చేయాలి

మరికల్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న సెంట్రల్ లైట్లకు మరమ్మతులు చేయించాలని సోమవారం యువక మండలి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కొండన్నకు వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారిపై కిలోమీటర్ మేర లైట్లకు మరమ్మతుకు నోచుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, గేసుదాస్, అంజప్ప, నవీన్, చెన్నయ్య, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.